


● వినుకొండ కొండపై ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిని వెలిగిస్తున్న ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరావు తదితరులు


● పాలాభిషేకం


● పసుపుతో..


● కుంకుమతో..


● విభూదితో..


● అభిషేకాల అనంతరం కోటప్పకొండ త్రికోటేశ్వరుడు

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి

● కోటప్పకొండలో భక్తుల కోలాహలం
● ఘనంగా స్వామివార్లకు అభిషేకాలు.. పూజలు

నరసరావుపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం జిల్లావ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని విష్ణాలయాలకు, శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు స్వామివార్లకు వివిధ రకాల అభిషేకాలు చేశారు. తొలిఏకాదశి సందర్భంగా శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. తెల్లవారు జాము నుంచే భక్తులు కొండకు వేలాదిగా తరలివచ్చి కోటయ్యస్వామిని దర్శించుకుని ప్రత్యేక అభి షేకాలు, పూజలు చేశారు. త్రికోటేశ్వరునికి పంచామృతాలు, విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. వినుకొండలోని కొండపై వేంచేసి ఉన్న గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి తిరు నాళ్లను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కొండపై ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి కార్యక్రమాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు వెలిగించారు.


నిండు కుండలా శ్రీశైలం జలాశయం

కృష్ణమ్మ పరవళ్లు

● రెండు రోజుల్లో నిండనున్న శ్రీశైలం
● సాగర్‌కు 56,674, శ్రీశైలానికి 1.34 లక్షల క్యూసెక్కులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నదీ పరివాహక ఎగువ రాష్ట్రాల్లో వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ ప్రాజెక్టుల గేట్లను ఎత్తి దిగువనకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయం దిశగా వరద పోటెత్తుతోంది. డ్యాంకు 1.34 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో జలకళ సంతరించుకుంది. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచి నీటిని విడుదల చేసేందుకు జలవనరుల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నీటి మట్టం 879 అడుగులకు చేరింది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ జలాశయానికి 67,399 క్యూసెక్కులు విడు దల చేస్తున్నారు. సాగర్‌కు ఆదివారం 56,674 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. సాగర్‌లో నీటి నిల్వ గంటగంటకు గణనీయంగా పెరుగుతోంది. వారం రోజుల్లో సాగర్ నీటి మట్టం 13 అడుగుల మేర పెరిగింది. సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా ప్రస్తుతం 162 టీఎంసీలకు చేరింది. దీంతో సాగర్ కుడి కాల్వ ఆయకట్టులో పంటల సాగుకు అన్నదాతలు సమా యత్తమవుతున్నారు.

ఇంజనీరింగ్ ప్రవేశాలకు నోటిఫికేషన్

● నేటి నుంచి ఫీజు చెల్లింపు, రిజిస్ట్రేషన్లు
● 13 నుంచి 18 వరకు వెబ్ కౌన్సెలింగ్

గుంటూరు(విద్య), జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశం కోసం సాంకేతిక విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యార్థులు 7 నుంచి 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకుని కౌన్సెలింగ్ కోసం ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 17 వరకు విద్యార్థులు అప్లోడ్ చేసిన సర్టిఫికెట్లు ఆన్‌లైన్లో పరిశీలన జరగనున్నది. 13 నుంచి 18వ తేదీ వరకు వెబ్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు మార్చుకునే అవకాశాన్ని ఈ నెల 19వ తేదీకి కేటాయించారు. విద్యార్థులకు ఈ నెల 22న సీట్లు కేటాయిస్తారు. అనంతరం వారు 23న తమకు సీట్లు వచ్చిన కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్లో అధికారులు స్పష్టం చేశారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇది పరిస్థితి

ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఈ ఏడాది ఏపీఈఏపీ సెట్‌కు 33,063 మంది విద్యార్థులు హాజరయ్యారు. గత నెల 8న విడుద లైన ఫలితాల్లో 23,536 మంది అర్హత సాధించారు. సాం కేతిక విద్యాశాఖ విడుదల చేసిన జాబితాలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని రెండు ప్రభుత్వ యూనివర్సిటీలు (ఏఎన్‌యూ, జేఎన్టీ యూ నరసరావుపేట), 34 ఇంజనీరింగ్ కళాశాలల్లో 32,240 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అంటే దాదాపు 6,700 సీట్లు అదనంగా ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కళాశాల లో పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ అవుతాయా లేదా అని వేచి చూడాలి.

మత్తుతో యువత నిర్వీర్యం

● మార్పు తెచ్చేందుకు కార్యక్రమాలు
● గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికడతాం
● అవగాహన సదస్సులో ఈగల్ వింగ్ హెడ్, ఐజీ ఆకే రవికృష్ణ


ప్రసంగిస్తున్న ఈగల్ వింగ్ హెడ్ ఐజీ ఆకే రవికృష్ణ

గుంటూరు(తూర్పు), జూలై 6 (ఆంధ్రజ్యోతి): నల్లమందు, గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలవుతు న్నారని ఈగల్ వింగ్ హెడ్, ఐజీ ఆకే రవికృష్ణ తెలిపారు. 'డ్రగ్స్ నివారణ- యువతకు అవగాహన' అనే అంశం పై స్థానిక బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. మత్తులోనే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారు కూడా మత్తుకు బానిసలుగా మారడం దురదృష్టకర మ న్నారు. నిషేధిత మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను విని యోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారి రామచంద్రరాజు మాట్లాడుతూ ఈగల్ వింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మత్తుకు బానిస అవుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురదృష్టకరమన్నారు. పిల్లల ప్రవర్తన, అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం గమనించాల న్నారు. మత్తు నుంచి బయటకు రావడం కష్టమని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించా రు. మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రవికృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్‌బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

32 చెరువులు రూ.92.29 కోట్లు

● అమృత్ 2.0 పథకం కింద నిధులు
● మునిసిపాలిటీల్లోని చెరువుల ఆధునీకీకరణ
● టెండర్లకు ఆహ్వానం..
రెండు నెలల్లో పనులు !

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పురపాలక సంఘాల్లోని చెరువులకు మహర్దశ పట్టనుంది. భూగర్భ జలాలు పెంపునకు చెరువులను ఆధునీకీకరించనున్నారు. అమృత్ 2.0 పథకం కింద ఈ పనులు చేపడుతున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మునిసిపాలిటీల్లో 32 చెరువులను అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు రూ.92.29 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను పబ్లిక్ హెల్త్ శాఖ నిర్వహిస్తోంది. ఈ నెల 21న టెండర్ల ప్రక్రియ ముగియనుంది.

గుంటూరు కార్పొరేషన్ సహా మునిసిపాలిటీల్లో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. పూడికతో రూపురేఖలు కోల్పోయాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో భూగర్భ జలాలను పెంపొందించడమే.. అమృత్ పథకం లక్ష్యం. దీని కోసం చెరువుల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించారు. ఇప్పటికే సర్వే చేయించి చెరువుల హద్దులను నిర్ణయించారు. అలాగే ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు చర్యలు చేపడుతు న్నారు. పల్నాడు జిల్లాలో 13 చెరువులను రూ.32.72 కోట్లు, గుంటూరు జిల్లాలో కార్పొరేషన్ సహా 12 చెరువులు రూ.45.38 కోట్లు, బాపట్ల జిల్లాలో7 చెరువులను రూ.14.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు.

అభివృద్ధి ఇలా..

ఆధునికీకరణకు ఎంపిక చేసిన చెరువులకు హద్దులు నిర్ణయిస్తారు. చెరువుల స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగిస్తారు. పూడిక తీసి, కట్టల ను పటిష్ఠ పరుస్తారు. రాతితో రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. కట్టలపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, చెరువు వైపు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారు. పౌరులు నడిచేందుకు వీలుగా కట్టలను అభివృద్ధి చేస్తారు. సంబంధిత పనుల టెండర్ ఈ నెల 21న ముగియనుంది. రెండు నెలల వ్యవధిలో పనులు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.


నరసరావుపేటలో ఎంపిక చేసిన కత్తవ చెరువు

నిధుల మంజూరు ఇలా..

మునిసిపాల్టీ	చెరువులు	నిధులు
పల్నాడు జిల్లా :		రూ కోట్లలో
● నరసరావుపేట	1	5.60
● చిలకలూరిపేట	5	3.68
● మాచర్ల	1	6.60
● పిడుగురాళ్ల	1	11.52
● సత్తెనపల్లి	1	0.72
● దాచేపల్లి	2	2.50
● గురజాల	2	2.10
గుంటూరు జిల్లా :		
● గుంటూరు	2	17.80
● మంగళగిరి, తాడేపల్లి	7	11.70
● పొన్నూరు	1	3.04
● తెనాలి	2	10.34
బాపట్ల జిల్లా :		
● చీరాల	2	3.05
● బాపట్ల	1	1.94
● రేపల్లె	3	4.10
● అద్దంకి	1	5.10

బాధ్యతాయుతంగా కూటమి పాలన

● ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
● ఇంటింటికి టీడీపీలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

మాచర్ల రూరల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కూటమి నేతృత్వంలో రాష్ట్రంలో బాధ్యతాయుత పాలన అందుతుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఆదివారం మండలంలోని ఏడోమైలు, తాళ్లపల్లి, భైరవునిపాడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి ఎంపీ ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ తాము వాగ్దానాలు చేయడమే కాదు వాటిని అమలు


ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

చేయడంలోనూ ముందుంటామన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రథమ కర్తవ్యమన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి టీడీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, అంజయ్య, ధారునాయక్, యెనుముల కేశవరెడ్డి, గురవారెడ్డి, నేరేటి వీరాస్వామియాదవ్, గుండాల శ్రీను, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, గాడిపర్తి పూర్ణయ్య, కొమెర దుర్గారావు, మద్దిగపు పెద వెంకట్రామిరెడ్డి, చినవెంకట్రామిరెడ్డి, శేరెడ్డి గోపిరెడ్డి, బోయ గోపిరెడ్డి, కుర్రి శివారెడ్డి, మేకల దాసు, మాగులూరి నారయ్య, లింగా రమేష్, యేచూరి శంకర్, రాజబోయిన మధు, బోడపాటి రామకృష్ణ, వస్తుపురి శ్రీరామ్మూర్తి, సుధాకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లకు.. కొర్రీలు

● పొగాకు కేంద్రాల్లో మందకొడిగా సేకరణ
● నాలుగు జిల్లాల్లో 1952.50 ఎంటీల కొనుగోళ్లు
● ప్రభుత్వం రూ.270 కోట్లు విడుదల చేసినా పెరగని వేగం
● తేమ శాతం అధికంగా ఉందని ధరలో కోతతో రైతుల్లో ఆగ్రహం
● మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నత స్థాయిలో సమీక్షించాలని కోరుతున్న రైతులు

గుంటూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కొనుగోళ్లలో ఉదారంగా ఉండాలి.. నిధులకు ఇబ్బంది లేదు.. రైతులు ఎక్కడా నష్టపోకూడదు. సాగుదారులందరూ సంతృప్తి చెందాలి.. అని ప్రభుత్వం పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రభుత్వం సూచించినట్లుగా.. రైతులు ఆశించినంతగా బర్లీ పొగాకు కొనుగోళ్లు జరగడంలేదు. పొగాకు సేకరిస్తున్న ఏపీ మార్క్‌ఫెడ్, ఏఎంసీలు, డీసీఎంఎస్‌ల సిబ్బంది ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం లేదు. ఎక్కడికక్కడ కొర్రీలతో సక్రమంగా కొనుగోళ్లు చేపట్టడం లేదు. ఈ కారణంగానే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించ లేదన్న చందంగా బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాలో పొగాకు కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరిచి ప్రాంతాన్ని బట్టి 20 నుంచి నెల రోజులు కావొస్తున్నా ఇంకా 10 శాతం కొనుగోళ్లు మా త్రమే జరిగాయి. ఏఎంసీ చిలకలూరిపేటలో చాలా తక్కువగా 73.22 మెట్రిక్ టన్నుల పొగాకు మాత్రమే ఇప్పటివరకు కొనుగోలు జరిగింది. ఇదే విధంగా ఏఎంసీ పంగులూరు, ఎస్‌డబ్ల్యూసీ పర్చూరులోనూ కొనుగోళ్ల వేగం పెరగడం లేదు. నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం 11 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు కేవలం 21,367 బేళ్లు తీసుకురాగా 1952.50 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలు (మిగతా 7వ పేజీలో)



పర్చూరు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం

సంక్షేమానికి.. నిబంధనలు

● నిబంధనలతో అనర్హులుగా లబ్ధిదారులు
● పలు పథకాలు కోల్పోయి బాధితులు గగ్గోలు
● అమలుకు నోచుకోని 'షరతులు లేని సంక్షేమం' హామీ
● కొనసాగుతోన్న గత వైసీపీ ప్రభుత్వ సిక్స్‌స్టెప్ వడపోత

(గుంటూరు - ఆంధ్రజ్యోతి)

నిబంధనలకు మించి ఆస్తి ఉందని.. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటిందని.. కుటుంబంలో ఉద్యోగులు ఉన్నారని.. గతంలో ఎప్పుడో ఐటీ దాఖలు చేశారని.. ఇలా రకరకాల కారణాలతో సంక్షేమ పథకాలకు పలువురు దూరమయ్యారు. ఉండేందుకు ఇల్లు లేకపోయినా అధికారుల తప్పుగా వివరాల నమోదుతో మరికొందరు ఇటీవల తల్లికి వందనం అందుకోలేకపోయారు. గుంటూరులో ఓ కుటుంబానికి నివాసం ఉండేందుకు సరైన ఇల్లు లేకపోయినా వారి పేరుతో 15 విద్యుత్ మీటర్లు ఉన్నాయని తల్లికి వందనం పథకానికి అనర్హులు చేశారు. ఇదే పరిస్థితి గత వైసీపీ ప్రభుత్వంలో కొనసాగింది. సిక్స్‌స్టెప్ వడపోత పేరుతో పలువురు పథకాలకు దూరమయ్యారు. ఈ పరిస్థితుల్లో కూటమి నేతలు చెప్పినట్లుగా షరతులు లేని సంక్షేమం అమలు కాలేదు. లబ్దిదారులు సంక్షేమ పథకాలు వస్తాయని ఆశించిన వారు ఇటీవల విడుదలైన తల్లికి వందనం అందుకోలేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా వడపోత, ఏరివేత కార్యక్రమం కొనసాగుతుండడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం సంక్షేమ పథకాల భారాన్ని తగ్గించుకోవడానికి నిబంధనల వడపోతకు శ్రీకారం చుట్టి పలువుర్ని అనర్హులను చేసింది. ప్రత్యేకించి ప్రత్యర్థి పార్టీలకు చెందిన కార్యకర్తలే టార్గెట్‌గా అప్పటి అధికార పక్షం ఈ విధానాలను అమలు చేసింది. దీంతో వారంతా కూటమి ప్రభుత్వం రాకకోసం ఎంతగానో ఎదురు చూశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అలాంటివారికి ఏమాత్రం ఊరట లభించలేదు. గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో హడావుడి చేసి ఆ తర్వాత సంక్షేమ పథకాల భారాన్ని తగ్గించుకునేందుకు సిక్స్‌స్టెప్ వెరిఫికేషన్‌ను అమలు చేసింది. దీంతో ఎందరో సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. దీంతో ఆ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కావాల్సి వచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం కూడా అవే విధానాలను ఇప్పుడు కొనసాగించడం విశేషం. ఎన్నికల ప్రచారంలో షరతులు లేని సంక్షేమాన్ని అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఇచ్చిన మాట పక్కకు పెట్టి గత వైసీపీ ప్రభుత్వం చేపట్టినట్లుగానే నిబంధనలు అమలు చేస్తుండటంతో కూటమి శ్రేణుల్లోనూ ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. షరతులు లేని సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నీళ్లు వదలడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.



తప్పులు సరి చేయకుండానే..

గత వైసీపీ ప్రభుత్వ బాధితుల్లో ప్రధానంగా పింఛన్లు, తల్లికి వందనం కోల్పోయి నవారే ఎక్కువగా ఉన్నారు. వారంతా కూటమి ప్రభుత్వంలో మేలు జరుగుతుందని ఆశించారు. గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తుంది.. పథకాలు అందుతాయని ఎదురుచూశారు. కానీ కూటమి ప్రభుత్వం వాటిని సరిదిద్దకపోగా, కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించలేదు. పైగా అవే విధానాలను కొనసాగిస్తోంది. త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

రాజకీయ లబ్ధి కోసమే

వైసీపీ తప్పుడు ఆరోపణలు

● యాదృచ్ఛిక ఘటనను మాపై రుద్దాలని కుట్రలు
● నాగమల్లేశ్వరరావు చనిపోవాలని కోరుకుంటున్న వైసీపీ
● పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

ఉగ్రవాదుల చెరలో మాచర్ల వాసి

● మాలిలో ముగ్గురు భారతీయుల కిడ్నాప్

విచారణకు హాజరైన వైసీపీ నేతలు

7

దిక్సూచి

ఎస్‌బీఐలో ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఖాళీలు 541

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 541 ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎస్సీ: 80, ఎస్టీ: 73, ఓబీసీ: 135, ఈడబ్ల్యూఎస్: 50, యూఆర్: 203
అర్హత: గ్రాడ్యుయేషన్. ఫైనలియర్ విద్యార్థులూ దరఖాస్తు చేయొచ్చు. అయితే 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా డిగ్రీ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. మెడిసిన్, ఇంజనీరింగ్, సీఏ తదితర విద్యార్థులూ అర్హులే.
వయస్సు: 2025 ఏప్రిల్ 1 తేదీ నాటికి వయస్సు 21 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి. రిజర్వేషన్ అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
చివరి తేదీ: 2025 జూలై 14
వెబ్‌సైట్: https://sbi.co.in/

బ్యాంకింగ్ ఉద్యోగాలు

ప్రొబేషనరీ ఆఫీసర్/ మేనేజ్‌మెంట్ ట్రైనీ

ఖాళీలు 5208



ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రైనీల కోసం ఐబీపీఎస్ (ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 11 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో దాదాపు 5208 పోస్టులు ఉన్నాయి.
అర్హత: గ్రాడ్యుయేషన్
వయస్సు: 2025 జూలై 1 తేదీ నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి. రిజర్వేషన్ అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
బ్యాంకులు: బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల కోసం ఈ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తున్నారు.
చివరి తేదీ: 2025 జూలై 21
వెబ్‌సైట్: https://www.ibps.in/

స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఖాళీలు 1007

పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో 1007 స్పెషలిస్ట్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంట్ కోసం ఐబీపీఎస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఐబీపీఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
అర్హత: పోస్టులను అనుసరించి బీఎస్సీ, బీటెక్, ఎల్ఎల్‌బీ, ఎంఏ, ఎంఆర్క్, ఎంఈ/ఎంటెక్, ఎంబీఏ/పీజీడీఎం, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.
వయస్సు: 2025 జూలై 1 తేదీ నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 2025 జూలై 21
వెబ్‌సైట్: https://www.ibps.in/

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ జాబ్స్

మల్టీ టాస్కింగ్ స్టాఫ్(నాన్ టెక్నికల్)

పోస్టులు 1075

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ మల్టీ టాస్కింగ్ స్టాఫ్(నాన్ టెక్నికల్), హవల్దార్(సీబీఐసీ అండ్ సీబీఎన్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 1075 పోస్టులు ఉన్నాయి. పదో తరగతి పాసైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 27 సంవత్సరాల మధ్యలో ఉండాలి. రిజర్వేషన్లలను అనుసరించి గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. శారీర సామర్థ్యం, రాత పరీక్షల ఆధారంగా ఎంపిక ఉంటుంది.
చివరి తేదీ: 2025 జూలై 24 **వెబ్‌సైట్:** ssc.gov.in

జూనియర్ ఇంజనీర్లు

పోస్టులు 1340

వివిధ డిపార్ట్‌మెంట్లలో ఖాళీగా ఉన్న 1340 జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీ కోసం ఎస్ఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజనీరింగ్ డిప్లొమా, గ్రాడ్యుయేషన్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఖాళీల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రిల్ ఇంజనీర్ల పోస్టులు ఉన్నాయి(డిపార్ట్‌మెంట్ వారీగా ఖాళీల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు). **వయస్సు:** పోస్టులను బట్టి కొన్నింటికి 30, మరికొన్నింటికి 32 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితి ఉంది. **చివరి తేదీ:** 2025 జూలై 22
వెబ్‌సైట్: ssc.gov.in/

కోర్ బ్రాంచెస్‌లో కీలకం మెకానికల్ ఇంజనీరింగ్

కోర్ ఇంజనీరింగ్‌లో ప్రధానమైన వాటిలో మెకానికల్ ఒకటి. యాంత్రీకరణతో కలిగిన ప్రయోజనాలు ఎన్నో. మానవ నాగరికతలో అది చెప్పుకోదగ్గ మైలురాయి. యంత్రం ఎలా పనిచేస్తుందో తెలియాలంటే మెకానికల్ ఇంజనీరింగ్‌పై అవగాహన ఉండాలి. ఈ డిసిప్లిన్‌పై అవగాహనకు తోడు అధ్యయనంతో వచ్చే ఉద్యోగాలు, కెరీర్ పరంగా ఎదుగుదల ఎలా ఉంటుందో చూద్దాం.

కదలిక ఉన్న పరికరాల డిజైన్, అభివృద్ధి, ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులు సహా సమస్తం మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి వస్తాయి. రోజువారి జీవితం ఈ సబ్జెక్టుతో ముడిపడి ఉంది. బహుళ అంతస్తుల భవనం మొదలుకుని డ్రైవ్ చేసే వాహనం వరకు మెకానికల్ ఇంజనీరింగ్ ఉనికికి ఉదాహరణలే. ప్రాబ్లమ్ సాల్వింగ్ కూడా ఇందులో భాగం. సైన్స్ మేథ్స్ ఉపయోగించి మెకానికల్ ఇంజనీర్లు పలు సమస్యలకు పరిష్కారాన్ని కనుగొంటారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలకు టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్‌తో మంచి పరిష్కారం చూపిస్తారు. అందుకే మెకానికల్ ఇంజనీర్లు బయోమెడికల్, మాన్యుఫాక్చరింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమేటివ్ రంగాల్లో ఉపాధిని పొందగలుగుతున్నారు.

వివిధ బ్రాంచ్‌లు

మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి పలు బ్రాంచీలు వస్తాయి. ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ మెకట్రానిక్స్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఆటోమేషన్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్, ఆటోమొబైల్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఆటోమేటివ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, మెకానికల్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ మెకట్రానిక్స్ ఇంజనీరింగ్(ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్), మెకానికల్ అండ్ రైల్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్(ఆటోమొబైల్), మెకానికల్ ఇంజనీరింగ్(ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్), మెకానికల్ ఇంజనీరింగ్(మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్), మెకానికల్ ఇంజనీరింగ్(ప్రొడక్షన్), మెకానికల్ ఇంజనీరింగ్(వెల్డింగ్ టెక్నాలజీ), మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమొబైల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిజైన్, మెకట్రానిక్స్ ఇంజనీరింగ్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్, ఆటోమేటివ్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, ఆటోమొబైల్ సర్వీసింగ్ వంటివన్నీ మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకే వస్తాయి.



కెరీర్ అవకాశాలు

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్: పెద్ద పెద్ద నిర్మాణాల్లో కూడా మెకానికల్ ఇంజనీర్ అవసరం ఉంటుంది. వెంటిలేషన్, కూలింగ్, హీటింగ్ వంటి పనులు అక్కడ ఉండేవారికి ఎలాంటి అపాయం కలుగని రీతిలో ఉండేందుకు మెకానికల్ ఇంజనీర్ల సూచనలు, సలహాలు అవసరం.
ఆటోమేటివ్ ఇంజనీర్: ఆటోమోటివ్ ఇండస్ట్రీలో వివిధ వాహనాల ఉత్పత్తి, డిజైనింగ్‌లో వీరి సేవలు అవసరం. ఇందులో మళ్లీ కస్టమర్, మిలిటరీ వాహనాలంటూ ప్రత్యేకంగానూ ఉంటాయి. సురక్షితంగా కొత్త ఫీచర్లు, ప్రత్యామ్నాయ ఇంధనాలు, ఏరోడైనమిక్స్ తదితరాల్లో మెకానికల్ ఇంజనీర్ల పాత్ర ఉంటుంది.
రోబోటిక్ ఇంజనీర్: రోబోటిక్స్ నిర్మాణం, ప్లాన్, నిర్వహణలో పాలుపంచుకోవాలి. డిజైన్, టెక్నాలజీకి తోడు హెల్త్‌కేర్, మెడికల్ డివైజ్‌ల కోసం రోబోట్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.
ప్రాసెస్ ఇంజనీర్: తార్కికంగా ఆలోచించడం, సరికొత్తగా చేయాలన్న ఆలోచన - అమలుపై ఆసక్తి ఉన్న మెకానికల్ ఇంజనీర్లు బీటెక్ తరవాత ప్రాసెస్ ఇంజనీరింగ్‌ను ఎంచుకోవాలి. సంబంధిత విధానాల మెరుగుదలలో ప్రాసెస్ ఇంజనీర్ల పాత్ర ఇతోధికంగా ఉంటుంది. వాటర్ అండ్ పవర్ సప్లయ్, ఫార్మాస్యూటికల్స్, డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీలో వీరి అవసరం చాలా ఉంటుంది.
మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్: వస్తువుల ఉత్పత్తికి అవసరమైన మెషీన్ల డిజైనింగ్ మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్ పరిధిలోకి వస్తుంది. మెషీన్ విభాగాలు వేటినైనా వీరే రూపొందిస్తారు. అప్లయిన్సెస్ నుంచి ఫుడ్ వరకు వాటికి అవసరమైన పరికరాలను ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది.
ప్రాజెక్ట్ మేనేజర్: వివిధ పనులను ప్రాజెక్టులుగా మలిచి టీమ్‌లను సదరు సంస్థలు నియమిస్తాయి. వారందరితో సక్రమంగా పనిచేయిస్తేనే సదరు ప్రాజెక్ట్ పని పూర్తవుతుంది. ప్రాజెక్టుకు మేనేజర్‌గా అనుభవం బాగా ఉన్న వ్యక్తులను నియమిస్తారు. తమ టీమ్‌లోని సభ్యులతో సమర్థంగా పనిచేయించడమే కాదు, ఫలితాలను రాబట్టే పనిని వీరు చేయాల్సి ఉంటుంది.
సర్వీస్ అండ్ మెయింటెనెన్స్ ఇంజనీర్: కస్టమర్ బిల్డింగ్‌లో వీరుంటారు. యంత్రాలు సమర్థంగా, నిరంతరాయంగా పని చేసే విషయంలో నిమగ్నమై ఉంటారు. క్లయింట్ విజిట్స్, మెషీన్ల చెకింగ్, పనికిరానివాటిని తొలగించి కొత్తవాటిని ఉంచడం వంటి పనులు ఉంటాయి.
మెటీరియల్స్ ఇంజనీర్: వివిధ యంత్రాల ఉత్పత్తిలో మెటీరియల్ సేకరణ, పరీక్షించడం, మోడిఫై, ఎవాల్యుయేషన్ పనులు ఉంటాయి.
కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్: ఫ్యాక్టరీ లేదంటే పనిచేసే చోట పరిశోధన, డిజైన్, డెవలప్‌మెంట్, సిస్టమ్స్ ఇన్‌స్టలేషన్ పనులు ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వీరిదే.
ప్రొఫెసర్స్, లెక్చరర్స్: మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ లేదంటే యూజీసీ నెట్/ సీఎస్ఐఆర్ ఎగ్జామ్‌లో క్వాలిఫై అయితే ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో బోధకులుగా రాణించవచ్చు. అంటే అకడమిక్ వాతావరణంలో ఉండొచ్చు.
ప్రభుత్వ ఉద్యోగాలు: యూపీఎస్సీ నిర్వహించే ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ రాసి ఎంపికైతే ఆరంభంలోనే మంచి జీతం, అధికారిక హోదా తద్వారా సక్సెస్‌ఫుల్ కెరీర్‌ను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థలు మొదలుకుని పలు ఇతర విభాగాల్లో మెకానికల్ ఇంజనీర్లు అవసరమవుతారు.
ఆంత్రప్రెన్యూర్‌షిప్: బాస్‌గా మారడం అన్నమాట. సొంతంగా పైకి ఎదగాలన్న ఆకాంక్ష ఉంటే అందుకు సొంత ఆలోచనలు తోడైతే ఇండిపెండెంట్‌గా యూనిట్ పెట్టుకోవచ్చు. ఒకరి కింద పనిచేయాల్సిన అవసరం ఉండదు. తానే మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు.

ప్రయోజనాలు

మనిషి దైనందిన జీవితంతో ముడిపడినది మెకానికల్ ఇంజనీరింగ్. అందులో భాగంగా వివిధ పరిశ్రమల్లో తలెత్తే సమస్యల పరిష్కారంలో మెకానికల్ ఇంజనీర్లు విశిష్ట పాత్రను పోషిస్తారు. మెషీన్స్‌కు సంబంధించి మాన్యుఫాక్చరింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్, అనాలిసిస్ కాన్సెప్టులు బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులో భాగం. ఈ నాలుగేళ్ళ కోర్సు మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఉజ్వల కెరీర్‌కు రహదారిని నిర్మిస్తుంది. మేథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్ గ్రాఫిక్స్, థియరీ ఆఫ్ మెకానిక్స్, మెషీన్ డ్రాయింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ తదితరాలు కోర్సులో ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్, డిజైన్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి నైపుణ్యాల పెంపునకు పై అంశాల అధ్యయనం ఉపయోగపడుతుంది. సంబంధిత నైపుణ్యాలకు పదునుపెట్టుకోవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభిస్తుంది.



ప్రొ. ఎన్.వి.రమణారావు
డైరెక్టర్, ఎన్ఐటి రాయపూర్

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

యాక్షన్ థ్రిల్లర్



'సప్త సాగరాలు దాటి' చిత్రంతో చక్కని గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్‌రావు. ఆయన తెరకెక్కిస్తున్న తాజా చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో డాలీ ధనంజయ కథానాయకుడు. శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. వైశాఖ్‌గౌడ్ నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమాలతో చిత్రీకరణ మొదలైంది. ఈ సందర్భంగా డాలీ ధనంజయ లుక్‌ను యూనిట్ విడుదల చేసింది. యాక్షన్‌తో పాటు ప్రేక్షకులను అలరించే అన్ని హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం, త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం అని మేకర్స్ తెలిపారు. పాన్ ఇండియా కంటెంట్‌తో రూపొందుతున్న చిత్రమిదని దర్శకుడు అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: చరణ్‌రాజ్, సినిమాటోగ్రఫీ: అద్వైత

కంటెంట్ ఉంటేనే కలెక్షన్లు

\- ఎస్‌కేఎన్



'ప్రస్తుతం సినిమాల్లో ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న ఏకైక అంశం మంచి కంటెంట్ మాత్రమే. సినిమా చిన్నదైనా, పెద్దదైనా ముందు కథ బావుండాలి. ప్రేక్షకుల అభిరుచి మారింది. ఎంత హంగామా చేసినా సినిమాలో కంటెంట్ లేకుంటే థియేటర్లకు రావడం లేదు. మంచి కథతో వచ్చిన సినిమాలే బాక్సాఫీసు దగ్గర నిలబడుతున్నాయి' అని నిర్మాత ఎస్‌కేఎన్ అన్నారు. ఆయన నిర్మిస్తున్న పలు చిత్రాల విశేషాలను ఆదివారం మీడియాతో పంచుకున్నారు.

● నిర్మాతను అవ్వాలని నేను ఇండస్ట్రీకి రాలేదు. అవకాశం వచ్చింది. అందిపుచ్చుకున్నాను. ఇప్పుడు హిందీలోనూ సినిమాలు చేస్తున్నాను. నిర్మాతగా నెగ్గుకు రావడం అంత సులభం కాదు. మన కష్టం అంతా ఒక్కరోజులో పోవచ్చు. పది రూపాయలు పెడితే ఇరవై రూపాయలు వస్తుందని నిర్మాణ రంగంలోకి అడుగుపెడితే నష్టపోతాం. ముందు ఈ రంగం పట్ల మక్కువ ఉండాలి.

● ప్రస్తుతం 'రాజాసాబ్' బ్యాలెన్స్ షూట్ పూర్తి చేసే పనిలో ఉన్నాం. కిరణ్ అబ్బవరంతో 'చెన్నై లవ్‌స్టోరీ' చేస్తున్నా. హిందీలో 'బేబీ' చిత్రం రీమేక్ చేస్తున్నాం. ఆగస్టులో చిత్రీకరణ మొదలుపెడతాం. దర్శకుడు మారుతి, సాయిరాజేశ్‌తో కూడా మా బేనర్‌లో సినిమాలు చేస్తున్నాం. ఇద్దరు కొత్త దర్శకులతో సినిమాలు చేయబోతున్నాం.

● నిర్మాతగా తక్కువ బడ్జెట్‌లో మంచి కథలతో సినిమాలు చేయడం, అవి ప్రేక్షకాదరణ పొందడం నాకు సంతోషాన్నిచ్చింది. ప్రస్తుతం పలు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి సినిమాలు నిర్మిస్తున్నాను. ఇప్పటివరకూ కొందరు తెలుగమ్మాయిలను నా సినిమాల ద్వారా కథానాయికలుగా పరిచయం చేశాను. మరో ముగ్గురు తెలుగమ్మాయిలను పరిచయం చేయబోతున్నా. అలాగే మహిళా దర్శకులతోనూ సినిమాలు చేసేందుకు ప్లాన్ చేస్తున్నా.

తెలుగువారంటే వైల్డ్ ఫైర్

అమెరికాలో టాలీవుడ్ సినీ తారలు సందడి చేశారు. 'నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్)- 2025' వేడుకలో దర్శకులు రాఘవేంద్రరావు, సుకుమార్, హీరో అల్లు అర్జున్, హీరోయిన్ శ్రీలీల తదితరులు పాల్గొన్నారు.



తెలుగువారంటే ఫైర్ అనుకున్నారా... వైల్డ్ ఫైర్ అంటూ తన 'పుష్ప' చిత్రంలోని డైలాగ్‌తో ప్రసంగాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్ సభికులను అలరించారు. 'ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషిస్తున్నా. ఇంతమంది తెలుగువారిని చూస్తుంటే హైదరాబాద్‌లోనో విశాఖపట్నంలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. అమెరికాలో మనమంతా ఇలా కలవడం అదృష్టంగా భావిస్తున్నా. నన్ను ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నాట్స్‌కు ధన్యవాదాలు. నాట్స్ గురించి సరదాగా 'పుష్ప' స్టయిల్‌లో చెప్పాలంటే 'నాట్స్ అంటే నేషనల్ అనుకుంటివా... ఇంటర్నేషనల్'. మన తెలుగు సంస్కృతిని ముందు తరాలకు చేరవేస్తున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. భారతీయులు ఎక్కడున్నా తగ్గేదేలే...అందులోనూ తెలుగోళ్లు అస్సలు తగ్గేదేలే. విదేశాల్లోనూ తెలుగువారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు' అని అల్లు అర్జున్ అన్నారు.

● దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ 'నేను పరిచయం చేసిన బన్నీ, శ్రీలీల ఇక్కడ ఉన్నందుకు ఆనందంగా ఉంది. సుకుమార్‌కూ నాకూ ఒక పోలిక ఉంది. అదే గడ్డం. నేను 'అడవి రాముడు'లో అడవిని నమ్ముకున్నా. స్టార్ డైరెక్టర్‌ను అయ్యా. 'పుష్ప'లో అడవిని నమ్ముకున్న సుకుమార్ స్టార్ డైరెక్టర్ అయ్యారు. బన్నీని స్టార్ హీరోను చేశారు. శ్రీలీల సైతం దెబ్బలు పడతాయని అంటూ అందరినీ అలరిస్తోంది' అని అన్నారు.

నాకొక గుర్తింపును ఇచ్చారు

\- సమంత

'నేను ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా ..తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడాలని భావిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. మీరంతా నాకంటూ ఒక గుర్తింపునూ, కుటుంబాన్నీ ఇచ్చారు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు నటి సమంత. అమెరికాలో జరుగుతున్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) వేడుకల్లో పాల్గొన్నారు సమంత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ' తానా వేడుకల్లో పాల్గొనడానికి నాకు 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏటా ఇక్కడ జరిగే వేడుకలు, తెలుగువారి గురించి వింటూనే ఉన్నాను. నా తొలి చిత్రం 'ఏ మాయ చేసావే' నుంచి నన్ను మీ మనిషిలా భావించారు. నాపై ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్నేళ్లు పట్టింది. కెరీర్ పరంగా ముఖ్యమైన దశలో ఉన్నాను. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించాను. నిర్మాతగా 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు నా చిత్రాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు' అని అన్నారు.



గ్యాంగ్‌స్టర్ డ్రామా



రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'దురంధర్'. సంజయ్‌దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాతో సారా అర్జున్ కథానాయికగా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు. గతంలో పలు విజయవంతమైన చిత్రాలను అందించిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డిసెంబరు 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ని చిత్రబృందం రిలీజ్ చేసింది. ట్రైలర్‌ని చూస్తే ఇదొక గ్యాంగ్‌స్టర్ డ్రామా అని అర్థమవుతోంది. ఇటీవల వచ్చిన 'కిల్', 'జాన్ విక్'లను మించిన యాక్షన్ సన్నివేశాలు ఇందులో ఉన్నాయి.

కొత్తగా..

వినోదం పంచే బకాసుర



నటుడు ప్రవీణ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌తో ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా టైటిల్ ర్యాప్‌సాంగ్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా యూనిట్ విడుదల చేసింది. ఈ గీతాన్ని వికాస్ బడిస స్వరపరిచారు. ఈ సందర్భంగా ఎస్‌జే శివ మాట్లాడుతూ "బకాసుర రెస్టారెంట్‌లో ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు వినోదం పంచడంతో పాటు థ్రిల్‌ను ఇస్తుంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చెప్పారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తాండ్ కే. వెంకటేశ్



ప్రేక్షకులను మెప్పించే ప్రేమకథ

సుహాస్ కథానాయకుడిగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళ నటి మాళవికా మనోజ్ కథానాయికగా పరిచయమవుతున్నారు. రామ్‌జీ దర్శకుడు. హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. ఈనెల 11న 'ఓ భామ అయ్యోరామ' విడుదలవుతోంది. ఇటీవలె నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రమిది. చక్కని ప్రేమకథతో రూపొందించాం. ప్రతి సన్నివేశం ప్రేక్షకులను అలరిస్తుంది. కొత్త అనుభూతిని ఇస్తుంది' అని చెప్పారు. నిర్మాత మాట్లాడుతూ 'సినిమా మేకింగ్‌లో రాజీ పడలేదు. మంచి అవుట్‌పుట్ వచ్చింది. పాటలు, ఆకట్టుకునే రొమాంటిక్ సన్నివేశాలు, అందరినీ కట్టిపడేసే భావోద్వేగాలు ఈ చిత్రంలో మిళితమై ఉన్నాయి' అని చెప్పారు.

అన్ని హంగులతో అలరించేందుకు



యూత్‌ఫుల్ సబ్జెక్ట్‌తో తెరకెక్కిన చిత్రం వర్జిన్‌బాయ్స్. మిత్రశర్మ, గీతానంద్, శ్రీహాన్, రోనిత్ ప్రధాన తారాగణం. దయానంద్ గడ్డం దర్శకత్వంలో రాజా దారపునేని నిర్మించారు. ఈనెల 11న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా టికెట్లు కొన్నవారిలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన 11 మందికి ఐఫోన్లు బహుమతిగా ఇస్తామని చిత్రబృందం తెలిపింది. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ 'నా కళాశాల అనుభవాలను ఆధారంగా చేసుకొని తెరకెక్కించిన చిత్రమిది. 'వర్జిన్‌బాయ్స్' అనే టైటిల్‌కు కచ్చితంగా సరిపోయేలా కథ ఉంటుంది' అని చెప్పారు. రాజా దారపునేని మాట్లాడుతూ 'ఈ సినిమాలో పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. కథే ఈ చిత్రానికి హీరో. ప్రేక్షకులను అబ్బురపరిచే కంటెంట్‌తో వస్తున్నాం' అని తెలిపారు. గీతానంద్ మాట్లాడుతూ 'ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లి ఎంటర్‌టైన్ చేస్తుంది. మంచి సినిమా చూసిన ఫీల్‌తో ప్రేక్షకులు థియేటర్ నుంచి వెళ్తారు' అని అన్నారు.

మిస్టీరియస్ కథతో...



పాతతరం నటుడు నాగభూషణం మనవడు అబిద్ భూషణ్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'మిస్టీరియస్'. మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో ఉషా, శివాని నిర్మించారు. రోహిత్ సహని కీలకపాత్ర పోషిస్తున్నారు. రియాకపూర్, మేఘనా రాజ్‌పుత్ కథానాయికలు. ఇటీవలె నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ 'సస్పెన్స్ జానర్‌లో వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్క్రీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అన్నారు. భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో గ్రాండియర్‌గా నిర్మించిన చిత్రమిది, భవిష్యత్‌లో మరిన్ని మంచి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొస్తామని నిర్మాతలు తెలిపారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు (విద్య) జూలై 6 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ సీవీ రేణుక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎంఈఓలు, డిప్యూటీ డీఈఓలు, జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయాల ద్వారా ప్రతిపాదనలను ఈ నెల 13లోగా పంపాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం నేషనల్ అవార్డ్స్ టు టీచర్స్ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

ఎరువుల కొరత రానివ్వొద్దు

● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు

గుంటూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సాగు నేపథ్యంలో జిల్లాలో రైతులకు ఎక్కడా ఎరువుల కొరత రానివ్వకుండా చూసుకోవాలని గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు సూచించారు. గుంటూరు కోర్టు రోడ్డులోనున్న డీసీఎంఎస్ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ హరిబాబు, పక్కన జీఎం హరిగోపాలం

జిల్లా బ్రాంచ్‌ల ఇన్‌చార్జీలు, ఉద్యోగులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోని రైతులకు సకా లంలో ఎరువులు అందజేస్తూ ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ సొసైటీ నిర్వహించే వ్యాపారాల్లో అవినీతిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గత దారిలో ఎవరైనా.. ఉంటే వెంటనే ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రాంచ్‌లలో ఖచ్చితంగా పురోగతి రావాలని ఆదేశించారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ఉండబోతుందన్నారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం, ఇస్కో జిల్లా మేనేజర్ రఘు సురేంద్ర, మేనేజర్ శ్రీనివాసరావు తదితరులున్నారు.

రైస్ మిల్లుపై దాడి.. పీడీఎస్ బియ్యం గుర్తింపు



పట్టుబడిన పీడీఎస్ రైస్ నిల్వల వద్ద డీఎస్పీ భానూదయ, తహసీల్దార్ క్షమారాణి, సీఐ రమా నాయక్ తదితరులు

వట్టిచెరుకూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : అనంతవరప్పాడు గ్రామంలోని శ్రీవల్లి రైస్ మిల్లులో భారీ ఎత్తున పీడీఎస్ నిల్వలు ఉన్నట్లు ఆదివారం అధికారులు గుర్తించారు. అద్దె ప్రాతిపదికన గుంటూరుకు చెందిన వ్యక్తులు ఈ మిల్లును నిర్వహిస్తున్నారు. మిల్లుకు గుంటూరు నుంచి పెద్దఎత్తున పీడీఎస్ బియ్యం చేరినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌కు సమాచారం అందడంతో.. సౌత్ జోన్ డీఎస్పీ భానూదయ అప్రమత్తమయ్యారు. ఆమె మఫ్టీలో మిల్లు ఆవరణలోకి చేరుకొని వట్టిచెరుకూరు సీఐ రమానాయక్, తహసీల్దార్ క్షమారాణి, సీఎస్ డీటీ శివ శంకర్‌కు సమాచారం అందించారు. అనంతరం మిల్లులో ఉన్న బియ్యం నిల్వలను అధికారులు పరిశీలించారు. పీడీఎస్ బియ్యం భారీగా ఉన్నట్లు గుర్తించారు. 70 టన్నులకు పైగా నిల్వలు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్తి వివరాలను సోమవారం వెల్లడిస్తామని తహసీల్దార్ క్షమారాణి, సీఎస్ డీటీ శివశంకర్ వెల్లడించారు.

రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ తప్పుడు ఆరోపణలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

- యాదృచ్ఛిక ఘటనను మాపై రుద్దాలని కుట్రలు
- నాగమల్లేశ్వరరావు చనిపోవాలని కోరుకుంటున్న వైసీపీ
- పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

గుంటూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): పొన్నూరు నియోజకవర్గం మన్నవ గ్రామంలో జరిగిన యాదృచ్ఛికమైన, ఊహించని ఘటనను అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. నాగమల్లేశ్వరరావుపై దాడి జరిగిన టీ స్టాల్ ప్రదేశం వైసీపీకి చెందిన వారిదేనన్నారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన ఐదుగురు కార్యకర్తలు ఘటనా స్థలంలో ఎందుకు ఉన్నారో పోలీసులు దర్యాప్తు చేయాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీలో గొల్ల చౌదరితో పాటు మరో ఇద్దరు కూడా కనిపిస్తున్నారని చెప్పారు. ఈ ఘటనలో వాస్తవాలను దాచిపెట్టి కేవలం టీడీపీకి చెందిన వారే ఉన్నారని పోలీసులకు సమాచారం ఎవరిచ్చారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఘటన జరిగాక అంబులెన్స్‌ను కాదని ఆటోలో.. వైసీపీ నాయకురాలు ఆసుపత్రికి ఎందుకు తీసుకువెళ్లారన్నారు. వైసీపీ నాయకులు నీచస్థాయికి దిగజారుతున్నారనేదానికి ఈ ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. అంబటి సోదరులతో పాటు, వైసీపీలోని పలువురు నేతల ఆరోపణలు చూస్తే ఏదో విధంగా టీడీపీ నేతలను ఈ ఘటనలో ఇరికించాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. 25 ఏళ్ల శాసనసభ సభ్యుడిగా తన ప్రయాణంలో పొన్నూరు నియోజకవర్గంలో రాజకీయ కక్షలు తగ్గిపోయాయని, వైసీపీ ఎమ్మెల్యే గెలిచిన నాటి నుంచి అరాచకాలు పెరిగిపోయాయన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ అక్రమాలకు ఎదురు నిలిచినందుకు టీడీపీ నేత బండ్లమూడి బాబురావు కుటుంబంపై 9 కేసులు, అదే మన్నవ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలపై 20 కేసులు నమోదు చేశారని గుర్తుచేశారు. పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, అప్పిరెడ్డి, అంబటి రాంబాబు, అంబటి మురళి వంటి మేధావులంతా... కలిసి చికిత్స పొందుతున్న నాగమల్లేశ్వరరావుకు మెరుగైన వైద్యం అందకుండా చేసి, అతను చనిపోయేలా చేయడం ద్వారా అల్లర్లు సృష్టించాలన్న కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో దాసరి రాజా మాస్టారు, కసుకుర్తి హనుమంతరావు, కంచర్ల శివరామయ్య, బొల్లెద్దుల సుశీలరావు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల చెరలో మాచర్ల వాసి

- మాలిలో ముగ్గురు భారతీయుల కిడ్నాప్
- బాధితుల్లో ఒకరు ఏపీకి చెందిన అమరలింగేశ్వరరావు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- తామే కిడ్నాప్ చేశామని ప్రకటించిన జేఏఎన్ఐఎం

మాచర్లటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ ఆఫ్రికా దేశమైన మాలిలో ఉగ్రవాదులు పంజా విసిరారు. అక్కడ డైమండ్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ముగ్గురు భారతీయులను అపహరించారు. వారిలో పల్నాడు జిల్లాలోని మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన కూరాకుల అమరలింగేశ్వరరావు ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌లో నివసిస్తున్న ఆయన కుటుంబం అమరలింగేశ్వరరావును సురక్షితంగా విడిపించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ విషయంపై కిషన్ రెడ్డి తక్షణమే స్పందించి.. మాలిలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడారు. బాధితులను విడిపించేందుకు వేగంగా చర్యలు చేపట్టాలని కేంద్ర విదేశాంగ శాఖకు లేఖ కూడా రాశారు. అమరలింగేశ్వరరావు 11 ఏళ్లుగా మాలిలోని డైమండ్ సిమెంట్ ఫ్యాక్టరీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. హైదరాబాద్ కొండాపూరులోని ప్రసాదిత్య కంపెనీ ద్వారా ఆయన అక్కడకు వెళ్లారు. అతనితో పాటు కిడ్నాప్‌కు గురైన వారిలో ఒడిశాకు చెందిన పి.వెంకటరమణ, రాజస్థాన్‌కు చెందిన ప్రసాద్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల ఒకటిన బైకులపై వచ్చిన సాయుధ మిలిటెంట్లు సిమెంట్ ఫ్యాక్టరీలోకి చొరబడి ముగ్గురిని అపహరించుకుపోయారు. ఈ కిడ్నాప్ వెనుక తమ హస్తముందని అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లాం వాల్ ముస్లిమిన్ (జేఏఎన్ఐఎం) ప్రకటించింది. ఈ ఘటన జరిగి ఆరు రోజులు గడిచినా ఉగ్రవాదుల నుంచి ఎలాంటి డిమాండ్‌లు రాలేదు. ఒడిశాకు చెందిన వెంకటరమణను కాపాడాలని మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కేంద్ర విదేశాంగ మంత్రి జయశంకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. తమ కుమారుడిని సురక్షితంగా రక్షించి స్వదేశానికి తీసుకురావాలని అమరలింగేశ్వరరావు తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి భారత ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు. కాగా, మాచర్ల రూరల్ పోలీసులు వారిని కలిసి తాజా పరిణామాలను విచారించారు.



అమరలింగేశ్వరరావు తల్లిదండ్రుల నుంచి సమాచారం సేకరిస్తున్న మాచర్ల పోలీసు

కొనుగోళ్లకు.. కొర్రీలు

(5వ పేజీ తరువాయి)

చేశారు. ఇందుకు సంబంధించి రైతులకు రూ.17.09 కోట్లు చెల్లింపులు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంబంధిత అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సమీక్షించాలని రైతులు కోరుతున్నారు.

రైతులపై భారం..

ప్రభుత్వం రూ.270 కోట్లు విడుదల చేసినా ప్రొక్యూర్‌మెంట్ వ్యవస్థలు స్పీడు పెంచడంలేదు. బర్లీ పొగాకు సాగు చేసి కొనుగోళ్లు జరగక రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సాయం కోరింది. కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేనట్లుగా రాష్ట్ర ప్రభుత్వమే గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి పొగాకు కొనుగోళ్లు చేపట్టింది. మొత్తం 11 కేంద్రాలను ఏర్పాటు చేసి పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఏ తేదీన సరుకు తీసుకురావాలనే దానిపై అధికారులు షెడ్యూల్ ఇచ్చారు. సాంకేతిక కారణాలతో పొగాకు కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా ప్రాసెసింగ్ జరగడం లేదు. 20 శాతం వరకు తేమని అనుమతిస్తామని అధికారులు చెప్పారు. అయితే ఏ రైతు పొగాకు తీసుకొచ్చినా తేమ శాతం అధికంగా ఉందని ధరలో కోత పెడుతున్నారు. హైక్వాలిటీకి క్వింటాల్ రూ.12 వేలు, మీడియం క్వాలిటీకి రూ.9 వేలు, లోగ్రేడ్ రకానికి రూ.6 వేలు చెల్లిస్తామని మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపారు. ఇప్పుడు రైతులు మీడియం క్వాలిటీలు తీసుకొస్తున్నా లోగ్రేడ్‌గా ముద్ర వేస్తున్నారు. కాగా పెదనందిపాడు పరిసర ప్రాంతాల్లో రైతులు దాదాపుగా 35 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరులోని సీడబ్ల్యూసీ గోడౌన్‌కు తీసుకురావడానికి వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తున్నది. దీని వల్ల రవాణా చార్జీలు పెరిగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం అన్‌లోడింగ్ చార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. అయినప్పటికీ బేలుకు రూ.130 రూ.160 వరకు వసూలు చేస్తున్నారు. ఇందుకు అధికారులు ఎలాంటి అడ్డు చెప్పడం లేదు. ఈ కారణంగానే ఈ వా రంలో రైతులు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుని రెండుసార్లు ప్రశ్నించారు. పొగాకు రైతులు అధికసంఖ్యలో ఉన్న పెద నందిపాడులో కూడా మరో కేంద్రం ఏర్పాటు చేయాలని సాగుదారులు కోరుతున్నారు.

ఇప్పటి వరకు కొనుగోళ్లు ఇలా...

జిల్లా	సెంటర్	బేళ్ల సంఖ్య	కొనుగోళ్లు (టన్నుల్లో)	చెల్లింపు (రూ.లలో)
బాపట్ల	ఇంకొల్లు	1083	100.229	98,58,150
"	పంగులూరు	613	52.31	47,14,890
"	పర్చూరు	3863	368.11	3,60,17,250
"	టీకేపాలెం	1295	136.22	1,33,90,110
"	చీరాల	29012	281	2,27,39,430
"	పర్చూరు	786	75.78	68,86,590
గుంటూరు	గుంటూరు	2747	260.96	2,15,54,064
"	పెదకాకాని	1515	132.88	98,74,350
పల్నాడు	చిలకలూరిపేట	817	73.22	59,05,620
"	యడ్లపాడు	2443	205.04	1,68,50,070
ప్రకాశం	గుండ్లపల్లి	3303	266.7624	2,31,26,496

విద్యార్థుల భవిష్యత్తుపై సెల్‌ఫోన్ ప్రభావం

◆ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

తెనాలి అర్బన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల భవిష్యత్తుపై సెల్‌ఫోన్ తీవ్ర ప్రభావం చూపుతోందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. పాఠశాలల్లో సెల్‌ఫోన్ లేని విధానం అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల బోధనపై కూడా సెల్‌ఫోన్ ప్రభావం పడుతుందని, రోజువారీ యాప్‌లు, సమాచారాల నివేదన, శిక్షకులతో సమయం సరిపోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకంతో పంపించే విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పని చేయాలని పేర్కొన్నారు. ప్రచురణ విభాగం చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ పీటీఎం నిర్వహణలో ఫిట్‌నెస్ అధికారి ఆదేశాలు ఉపసంహరించుకోవాలన్నారు. ఆడిట్ కన్వీనర్ మల్లేశ్వరరావు, కళాదర్, దౌలా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూతన ఒరవడితో రంగస్థలాన్ని తీర్చిదిద్దాలి

❖ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి అర్బన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అధునిక సమాజంలో ఆదరణ తగ్గుతున్న రంగస్థలాన్ని నూతన ఒరవడితో తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఆహ్వాన నాటిక పోటీలను ఆదివారం రెండవ రోజు జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ.. కళాకారులకు నిలయమైన తెనాలిలో రంగస్థలా న్ని ఆదరిస్తూ ప్రోత్సహిస్తున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. కొత్తతరం రంగస్థలం పట్ల ఆసక్తి చూపేలా మార్పులు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. విజయవాడ యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ కళాకారులు ప్రదర్శించిన అనుకున్నదొక్కటి అయినదొక్కటి నాటిక సరదాగా సాగింది. పెళ్లైన వారికే ఇల్లు అద్దెకు ఇస్తామని చెప్పిన వారిని నమ్మించి.. అద్దెకు దిగిన బ్యాచ్‌లర్ పడిన తంటాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నా పేదల స్థితిగతులు మారకపోవడం ఇతివృత్తంగా సాగిన నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. విజయవాడ న్యూ స్టార్ మోడ్రన్ థియేటర్ కళాకారులు ఈ నాటికను ప్రదర్శించారు. విశాఖపట్నం చైతన్య కళా స్రవంతి కళాకారులు అసత్యం నాటిక మంచి సందేశమిచ్చింది. రోటరీ కళాపరిషత్, ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నాటిక పోటీల్లో సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, కాకతీయ సొసైటీ చైర్మన్ డీఎల్ కాంతారావు, ఈదర వెంకటపూర్ణచంద్, న్యాయవాది జగదీశ్వరాంబ పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి నాటిక పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

తానా సదస్సులో డాక్టర్ కందిమళ్ల ప్రసంగం



సినీ నటుడు మురళీమోహన్ నుంచి జ్ఞాపికను అందుకుంటున్న డాక్టర్ కందిమళ్ల

చిలకలూరిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని డెట్రాయిట్‌లో మూడు రోజుల పాటు జరిగిన తానా 24వ అంతర్జాతీయ సదస్సులు ఈ నెల 5న ముగిశాయి. సాహిత్య విభాగంలో రేపటి తెలుగు నాటకం అనే అంశంపై పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు, విశ్రాంత తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ కంది మళ్ల సాంబశివరావు ప్రసంగించారు. ఈ సదస్సులో సినీ నటుడు మురళీ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన సాంబశివరావును అభినందించి, జ్ఞాపికను బహూకరించారు.

బుల్లెట్ మిస్‌ఫైర్.. జవాన్ మృతి



ఆర్మీ జవాన్ రవి (ఫైల్‌ఫొటో)

నగరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిలకావారిపాలెం గ్రామానికి చెందిన ఉప్పాల రవి(24) జమ్మూ కశ్మీర్‌లో ఐదేళ్లుగా జవాన్‌గా సేవలందిస్తున్నారు. శనివారం రాత్రి విధుల్లో అతను మిస్‌ఫైర్ అయిన బుల్లెట్ తగిలి మృతి చెందాడు. అధికారుల ద్వారా ఈ విషాదకర వార్త తెలుసుకున్న జవాను కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రులు ఇమ్మానుయేల్, సీతామహాలక్ష్మి కన్నీటిపర్యంతమయ్యారు. వీరికి ఇద్దరు కుమారులు కాగా రవి చిన్నవాడు. రవి పార్థీవదేహానికి సోమవారం స్వగ్రామంలో సైనిక లాంఛ నాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

కల్లుగీత కార్మికుడి...



పూర్ణచంద్రరావు (ఫైల్‌ఫొటో)

నిజాంపట్నం(రేపల్లె) జూలై 6(ఆంధ్రజ్యోతి): తాడిచెట్టుపై కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు కిందపడి గీత కార్మికుడు కారంకి పూర్ణచంద్రరావు(56) మృతి చెందాడు. కొమరవోలు గ్రామానికి చెందిన మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు..

ఫిరంగిపురం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేరికపూడి వద్ద రోడ్డు ప్రమాదంలో ఆదివారం ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన దాసరి శ్రీను(45) గ్రామంలోని ఈతరం పబ్లిక్ స్కూల్ బస్సుకు క్లీనర్‌గా పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం మేరికపూడి దర్గా వద్ద మొహర్రం వేడుకల కోసం శ్రీను మరో ముగ్గురు కలసి ఆటోలో వచ్చారు. తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను.. మేరికపూడి వద్ద నరసరావుపేట వైపు నుంచి వస్తున్న దోస్త్ వ్యాన్ డ్రైవర్ ముందు వెళ్తున్న బస్సును ఓవర్ టేక్ చేయబోయి ఢీకొట్టాడు. ఆటో బోల్తా కొట్టడంతో.. డ్రైవర్‌కు, దాసరి శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనును వేరే ఆటోలో చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. డాక్టర్ పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య పద్మ, కుమార్తె ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి..



జిల్లెల రామిరెడ్డి (ఫైల్‌ఫొటో)

మాచర్లటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన మాచర్ల పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణంలోని నెహ్రూనగర్ 2వ లైన్‌కు చెందిన జిల్లెల రామిరెడ్డి (55) తన స్నేహితుడు వెంగళరెడ్డితో కలిసి దుర్గి మండలం అడిగొప్పుల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మ వారిని దర్శించుకుని వస్తున్నారు. చంద్రవంక బ్రిడ్జి మీదకు రాగానే వెనుక నుంచి ఆర్టీసీ బస్సు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో కింద పడిపోయిన రామిరెడ్డిపై నుంచి బస్సు వెనుక టైరు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పట్టణ పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వెంగళరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విచారణకు హాజరైన వైసీపీ నేతలు

సత్తెనపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ళ పర్యటన సందర్భంగా సత్తెనపల్లి రూరల్, పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులకు సంబంధించి పోలీసులు 113 మంది వైసీపీ నేతలకు ఆదివారం 41ఏ నోటీసులు అందించారు. జగన్ పర్యటన సందర్భంగా ర్యాలీ, డీజే సౌండ్ ఏర్పాటు చేసి ప్రజలకు, పాఠశాలలకు, ఆస్పత్రులకు ఇబ్బంది కలిగించిన అంశంలో జూన్ 19న పోలీసులు కేసులు నమోదు చేశారు. మాజీ మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, నంబూరు శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, దేవినేని అవినాష్, గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి తదితరులు నిందితులుగా ఉన్నారు. నోటీసులు అందుకున్న డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, అన్నాబత్తుని శివ కుమార్, డాక్టర్ గోపిరెడ్డి, తలశిల రఘురామ్ తదితరులు పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్‌లకు హాజరై తమ వివరణ ఇచ్చారు.

భవిష్య విద్యాసంస్థల అధినేత శ్రీధర్ ఆత్మహత్య

● ఆర్థిక ఇబ్బందులే కారణం



ఇమడాబత్తిన శ్రీధర్ (ఫైల్‌ఫొటో)

సత్తెనపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తాళలేక సత్తెనపల్లికి చెందిన భవిష్య విద్యాసంస్థల అధినేత ఇమడాబత్తుని శ్రీధర్ (50) శనివారం కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసు కున్న వన్‌టౌన్ పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఆదివారం నదిలో గాలించి శ్రీధర్ మృతదేహాన్ని ఒడ్డుకు తెచ్చి.. అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని నాగార్జున కాలనీకి చెందిన ఇమడాబత్తుని శ్రీధర్, ఉమాకల్యాణి దంపతులు స్థానికంగా 13 ఏళ్ల నుంచి భవిష్య విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు. ఇటీవల శ్రీధర్ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో గత శనివారం ఉదయం 7 గంటలకు సత్తెనపల్లిలో ఉన్న సాయిబాబా గుడికి వెళ్లొస్తానని భార్యకు చెప్పి మోటార్ సైకిల్‌పై బయల్దేరాడు. ఎంతకీ శ్రీధర్ ఇంటికి రాకపోవడంతో అతని భార్య ఫోన్ చేసింది. ఫోన్ స్విచ్ఛాఫ్ అని వచ్చింది. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవటంతో ఉమాకల్యాణి సత్తెనపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ప్రకాశం బ్యారేజీ 38వ ఖానా పైనుంచి ఓ వ్యక్తి నదిలో దూకినట్లు స్థానికులు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా, అక్కడ మోటార్ సైకిల్ ఉంది. ఆ నంబర్ ఆధారంగా పోలీసులు సత్తెనపల్లి పోలీసు లకు సమాచారం అందించారు. అయితే, ఆదివారం మధ్యాహ్నానికి పోలీసులు, ఎస్‌డీఆర్ ఎఫ్ బృందం శ్రీధర్ మృతదేహాన్ని గుర్తించారు. మోటార్ సైకిల్ నంబర్ ఆధారంగా శ్రీధర్ కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరిచారు. వారు విజయవాడ వచ్చి మృతదేహాన్ని శ్రీధర్‌దిగా గుర్తించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీధర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి


ఇంటింటికి కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం వైకుంఠపురంలో వేంకటేశ్వరస్వామి ఆలయం, వ్యాసమహర్షి ఆలయాన్ని సందర్శించి అనంతరం చావపాడులో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు అందజేశారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


మాచవరంలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర బృందం పరిశీలన

మాచవరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. మాచవరం, పిన్నెల్లి గ్రామాల్లో పర్యటించి తాగునీరు, పారిశుధ్యం, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు పని తీరు, ప్రభుత్వ కార్యాలయాల పని తీరు, లబ్ధిదారుల గృహాలు, మరుగు దొడ్లు తదితర పథకాలను పరిశీలించి స్థానిక అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్ రాగిడి నరేష్, డిప్యూటీ ఎంపీడీవో వెంగళరావు, పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, గ్రామ పెద్దలు యడ్లపల్లి రామారావు, పుసులూరి రామయ్య, చల్లాపల్లి నరసింహారావు తదితరులు ఉన్నారు.

మాంసం దుకాణాల తనిఖీ

పిడుగురాళ్ల, జూలై 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ వద్ద వున్న మాంసం దుకాణాలలో ఆదివారం తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు మాంసం దుకాణాలలో తూకానికి తక్కువగా వున్నట్లు గుర్తించి కేసులు నమోదుచేశారు. ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు వారు తెలిపారు.

ఇరు వర్గాల ఘర్షణ.. పలువురిపై కేసు నమోదు

మాచవరం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇరు వర్గాలు ఘర్షణ పడగా కొందరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతిరావు ఆదివారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మాచవరం ఎస్సీ కాలనీకి చెందిన సైదుల సాగర్, గుగ్గిల జార్జిల మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణ పడ్డారు. దీంతో సైదులు సాగర్, గుగ్గిల జార్జీతో పాటు మరికొందరిపై ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు జార్జీతోపాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 526.40 అడుగులు ఉంది. ఇది 161.20 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువ ద్వారా 3202 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 4552 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 57,496 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల...

అచ్చంపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 16.40 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 4,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 మొత్తం 5వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతోంది.

రంగనాథస్వామిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

మాచర్లటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఎత్తిపోతలలో ఉన్న శ్రీదత్తాత్రేయస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామిలను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్, రాష్ట్ర శిల్పకళా చైర్మన్ మంజులారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారావు దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముస్లింల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే జూలకంటి

మాచర్లటౌన్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో పట్టణంలోని ముస్లింలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నెరవేర్చారు. మొహర్రం వేడుకల్లో పాల్గొని పాతూరులోని పెద్దపీర్లచావిడికి ఇనుపగేటు నిర్మాణానికి రూ.70 వేలు, చినపీర్ల చావిడి అభివృద్ధికి రూ.40వేలు అందించారు.

అచ్చంపేటలో 'సుపరిపాలన తొలి అడుగు'

అచ్చంపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని 58వ బూత్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి.. ప్రజలతో ముఖాముఖి చర్చించారు. పార్టీ మండలాధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎనిగండ్ల కోటయ్య, తాళ్ళూరి సుబ్బారావు, తిరువాయిపాటి అంజనేయులు, సందెపోగు సామేలు, అందుగలూరి తిరుపతిరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి ముస్లిం మైనార్టీల సమస్యలు

రెంటచింతల, జూలై 6(ఆంధ్రజ్యోతి): రెంటచింతల ముస్లిం మైనార్టీల సమస్యలను ఎమ్మెల్యే జూలకంటి దృష్టికి తీసుకెళ్తానని టీడీపీ సీనియర్ నేత గొంటు సుమంత్‌రెడ్డి హామీనిచ్చారు. పలువురు మైనార్టీ నేతలు ఈద్గా స్థలం లేకపోవడంతో ఆదివారం ఆయనకు విన్నవించారు. టీడీపీ మైనార్టీ నేత షేక్ బుజ్జి, షఫీ, ఖయ్యూమ్, చాంద్‌బాషా, మీరా తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

పిడుగురాళ్ల, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలిఏకాదశి సందర్భంగా గుత్తికొండ బిలం భక్తులతో కిటకిటలాడింది. గుంటూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల నుండి వేలాది మంది భక్తులు గుత్తికొండ బిలంలో పుణ్యస్నానాలు ఆచరించి రాజరాజేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. బిలం లోపల బ్రహ్మనాయుడు ప్రతిష్ఠించిన శివలింగం వద్ద భక్తులు పూజలు జరిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు, గుత్తికొండ ఆర్యవైశ్య సంఘంతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులకు ప్రసాదాల పంపిణీ, అన్నదానం చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు నల్లబోలు బుచ్చిబాబు, గ్రామస్తులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి బిలంను సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. పిడుగురాళ్లకు చెందిన వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రం, వల్లంబొట్ల వారి ఆధ్వర్యంలో భారీగా అన్నదానం చేశారు. ముచికుంద మహర్షి ఆశ్రమం, భరతమాత గుడి వద్ద కూడా భక్తులకు అన్నదానం చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి, ఆషాడమాసం రెండో ఆదివారాన్ని పురస్కరించుకొని గంగమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంతో పాటు పలు గ్రామాల నుండి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కొక్కిర కొండలు, కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.


పిడుగురాళ్ల: గుత్తికొండ బిలం వద్ద భక్తులు


పిడుగురాళ్ల: ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి


కారంపూడి: ప్రత్యేక అలంకరణలో శ్రీసింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి

● మాచవరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మోర్జంపాడు శివారు బుగ్గమల్లేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. పిన్నెల్లి, మాచవరం, వేమవరం, మల్లవోలు, చెన్నాయపాలెం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

● దుర్గి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారి తొలి పండుగ తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాసాలు ఉండి దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. దుర్గిలోని బుగ్గమల్లయ్య స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రంత జాగరణ చేశారు.

● కారంపూడి, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పేటసన్నిగండ్ల గ్రామ శివారులోని సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండలంలోని పలు ఆలయాల్లో పూజలు ఘనంగా నిర్వహించారు.

● రెంటచింతల, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఆషాడ మాసంలో వచ్చే తొలి పండుగైన ఏకాదశి పర్వ దినాన్ని ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపారు.. సత్రశాల వద్ద గల కృష్ణా నదిలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలాచరించి శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి రూ.23,916లు ఆదాయం వచ్చినట్లు ఈవో గాదె రామిరెడ్డి తెలిపారు. వెన్నా వెంకటేశ్వరరెడ్డి,బరువు శివారెడ్డి దంపతులు లడ్డూ ప్రసాదాలను పంపిణీ చేసినట్లు అడహాక్ చైర్మన్ శివయ్య పేర్కొన్నారు.

కపోతేశ్వరునికి తొలి ఏకాదశి విశేష అభిషేకాలు


నకరికల్లు: కపోతేశ్వరునికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు


వైకుంఠపురం: కొండపై ఆలయాన్ని సందర్శించిన భక్తులు, అలంకరణలో స్వామివారు

నకరికల్లు, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి సందర్భంగా చేజర్ల కపోతేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. కపోతేశ్వరునికి వేద మంత్రోచ్చరణల మధ్య విశేష అభిషేకాలు చేశారు. కపోతేశ్వరుని దర్శించుకొనేందుకు భక్తులు వేల సంఖ్యలో బారులు తీరారు. కుమారస్వామి కొండపైన, మేఘాల మల్లేశ్వర స్వామి కొండపైన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కపోతేశ్వరస్వామి ఆలయంలో తెలుగువారి తొలి గణపతి వినాయకస్వామి విగ్రహం వద్ద, దశ సహస్ర లింగం వద్ద దేవాలయాల శివలింగాల వద్ద, నందీశ్వరుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు శిబి సేవా నిర్వాహకులు అన్నదానం చేశారు. ఏఎంరెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి అట్లూరి శాంతి అమ్మవారికి ఆషాఢ మాస సారెను సమర్పించారు. కోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఏర్పాట్లను ఆలయ ఈవో బండి శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

● రాజుపాలెం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి, బలిజేపల్లి, నెమలిపురి, మొక్కపాడు, గణపవరం తదితర గ్రామాలలో తొలి ఏకాదశి పర్వదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణపల్లిలోని శివాలయంలో స్వామివారిని ఆకు కూరలు, కూరగాయాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాజుపాలెంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

● సత్తెనపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. విష్ణు సహస్రనామాలు జపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని ఫిరోజి రుషీంద్రుల ఆలయంలో కూడా తొలి ఏకాదశి పర్వదినాన్ని జరుపుకున్నారు.

● సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. పాడిపంటలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు.

● అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినం వేడుకలు మండలంలోని వైకుంఠపురం, అమరావతి, మల్లాది, అత్తలూరు గ్రామాలలో ఘనంగా జరిగాయి. వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు ముందుగా ఉత్తరవాహిని తీర్థంలో స్నానమాచరించి కొండపై, దిగువున కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు దాతలు ఆలయ ప్రాంగణంలో ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అమరావతిలోని అమరేశ్వరాలయంను, అత్తలూరులోని శివాలయం, మల్లాదిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు.

● బెల్లంకొండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండపై ఉన్న శివాలయంలో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల దేవదాయ శాఖ అధికారి వెంకటేశ్వరరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు కొండపైన పులిహోర, వడపప్పు, పానీయాలను అందజేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది జాలయ్య, గోపీ తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వీర్లంకమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని పూలతో అలంకరించారు. విశేష పూజలు చేశారు. వీర్లంకమ్మ తల్లి భజన సమాజం ప్రత్యేక పూజలు చేశారు.

● క్రోసూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్రోసూరు కొండ మీద స్వయంభూగా వెలసిన కొండ గృహంలోని నరసింహస్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకొని.. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో విష్ణు సహస్ర నామ పారాయణ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో ఉపవాసాలు ఉండి తెల్లవారు జాము నుంచే స్వామి వార్లను దర్శించుకొన్నారు.

● పెదకూరపాడు, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి సందర్భంగా పెదకూరపాడులోని రామాలయం, బొమ్మలగుడి దేవాలయం, నాగమల్లేశ్వర స్వామి దేవాలయం, 75 తాళ్లూరి గ్రామ దేవత దేశమ్మ తల్లికి పొంగళ్ళు పొంగించి ప్రత్యేక పూజలను చేశారు. వివిధ దేవాలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.

టీడీపీ మండలాధ్యక్షుడికి సన్మానం

పెదకూరపాడు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఏటుకూరి బ్రహ్మయ్యను కాశిపాడు గ్రామ టీడీపీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు మల్లెల చిననరసయ్య, కాశిపాడు గ్రామ అధ్యక్షుడు సిద్దంశెట్టి శివయ్య, మల్లెల మధు, మల్లెల మోహనరావు, కొమరబత్తిన అప్పారావు, తాళ్ళూరి స్వామి పాల్గొన్నారు.

మాలమహానాడు విజయపురిసౌత్ అధ్యక్షుడిగా రాయప్ప

మాచర్ల రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): మాలమహానాడు విజయపురిసౌత్ అధ్యక్షుడిగా కట్టా రాయప్ప ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని విజయపురిసౌత్‌లో గల ఫిల్టర్ హౌస్ వద్ద ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షునిగా చింతమళ్ల చెన్నకేశవరావు ఎన్నికయ్యారు. వీరికి మాలమహానాడు ఉద్యోగస్థుల సంఘం అధ్యక్షుడు చింతమళ్ల శ్రీనివాసరావు నియామక పత్రాలను అందించారు.

ఆటో బోల్తా..ఒకరికి గాయాలు

కారంపూడి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆటో అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని పేటసన్నిగండ్ల వద్ద జరిగింది. వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన నాగయ్య తన కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో పిడుగురాళ్ల మండలం గుత్తికొండ బిలం వెళ్లారు. దైవ దర్శనం అనంతరం మార్గ మధ్యంలోని పేటసన్నిగండ్ల గ్రామం ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే మూలమలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ముగ్గురు ప్రయాణిస్తుండగా అందులో నాగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వస్తున్న కారంపూడి సర్కిల్ సీఐ టీవీ శ్రీనివాసరావు నాగయ్య అంబులెన్స్‌లో పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. స్థానికులు సీఐ శ్రీనివాసరావును అభినందించారు.

ప్రజలకు రెట్టింపు సంక్షేమ ఫలాలు

పెదకూరపాడు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే గతంలో కంటే రెట్టింపుగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని టీడీపీ మండలాధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని తమ్మవరం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి బాష్యం ఆంజనేయులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.


ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తదితరులు

సమస్యలు పరిష్కరించి మీ ముందుకు వస్తా

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘంగా పట్టణంలోని కోడెల శివప్రసాదరావు కాలనీలో పేరుకుపోయిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మహిళలు తమ వార్డులో సీసీ రోడ్లు, సైడు డ్రెయిన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం తన తల్లి దుర్గాంబ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ కాలనీకి శంకుస్థాపన జరిగిందన్నారు. నాలుగేళ్లలో వార్డులో మౌలిక వసతులు కల్పించి మీ ముందుకు వస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 5.83 కోట్లతో నూతన భవనాలకు శంకుస్థాపన

మండలంలోని విజయపురిసౌత్‌లో గల ఏపీఆర్ జూనియర్ కళాశాలలో రూ. 5.83 కోట్లతో నూతనంగా నిర్మించనున్న భవనాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. 50 యేళ్లు పూర్తి చేసుకోబోతున్న ఈ కళాశాలకు మరలా పూర్వవైభవం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ సరోజిని, పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ వీరనంది సైదారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

● జిల్లా మలేరియా అధికారి రత్నాకర్


వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా మలేరియా అధికారి రత్నాకర్

గురజాలటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి రత్నాకర్ అన్నారు. పట్టణంలోని సచివాలయం 4, చిన్న బావిసెంటర్ పరిధిలో షేక్ జాకీర్ షరీఫ్ డెంగీతో మృతిచెందినట్లు ఆదివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఆయన ఆదివారం చిన్నబావి సెంటర్ పరిసరాలను పరిశీలించారు. వైద్య సిబ్బందిని వివరాలు అడిగి రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది పలు సూచనలు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు. అలాగే డెంగీతో మరణించిన షరీఫ్ ఇంటి పరిసరాల వద్ద గురజాల కమిషనర్ శివన్నారాయణ ఆధ్వర్యాన మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ నిర్వహించారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటరావు

ఆయిల్‌ఫాం సాగు రైతులకు ఎంతో మేలు

బెల్లంకొండ, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌ఫాం సాగుతో రైతులకు ఎంతో మేలని జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాపాయపాలెంలో ఆయిల్‌ఫాం ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో ఆయిల్‌ఫాం సాగును నిర్వహిస్తున్నట్టు వెంకటరావు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోని ఎనిమిది మండలాల్లో ఆయిల్ ఫాం సాగు చేసుకోవటానికి గుర్తించినట్టు పేర్కొన్నారు. బెల్లంకొండ మండలం పాపాయపాలెంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా ఐదు ఎకరాల్లో ప్లాంటేషన్ వేశామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవి, ఎంపీఈవోలు మాటూరి వంశీ, రజని, పిడుగురాళ్ళ ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

సత్తెనపల్లి, జూలై 6(ఆంధ్రజ్యోతి): మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్‌పాల్, మాదంశెట్టి వేదాద్రి, జాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు. మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ విలియం కేరి మెమోరియల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కూడా జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు.

సమానత్వం కోసం పోరాడిన యోధుడు

సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు జగ్జీవన్‌రామ్ అని టీడీపీ నేతలు అన్నారు. ఆదివారం టీడీపీ ప్రజావేదికలో నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలిజేపల్లి సురేష్‌కుమార్ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలినేడి రామస్వామి, పచ్చల నాగేశ్వరరావు, జి.సుశీల, కె.జోసెఫ్, దేవానంద్, కంభాల వెంకటేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, బండారు నాగరాజు, అంకాళ్ళ ప్రభుదాసు పాల్గొన్నారు.

● బెల్లంకొండ, జూలై 6(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, సయ్యద్ జానీ, రజాక్, మునగపాటి సుభానీ, రసూల్, ఇబ్రహీం, సయ్యద్ నజీబ్, సయ్యద్‌జబ్బార్, పిచ్చయ్య పాల్గొన్నారు.

● మాచవరం, జూలై 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిన్నెల్లి గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. పిన్నెల్లి దళిత వార్డులో కార్ఫ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్ళూరి అమరనాథ్, జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయపాటి దానయ్య, అన్నారావు, బాబూరావు, సైదులు, ప్రభుదాసు, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.


క్రోసూరు: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు


అచ్చంపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

● కారంపూడి: కారంపూడిలో ఆదివారం దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ నేత కాల్వ పేరయ్య, జనసేన నేత డాక్టర్ పల్లెపోగు బాబు ఆధ్వర్యాన జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● అచ్చంపేట: అచ్చంపేటలో జగ్జీవన్‌రామ్‌కు టీడీపీ మండల నాయకులు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎ.కోటయ్య, టి.అంజనేయులు, ఎస్.శ్రీనివాసరావు, కిరణ్, వెంకటరావు, ఆర్.మల్లయ్య, కె.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

● క్రోసూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): జగ్జీవన్‌రామ్ వర్ధంతి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్యామ్ ప్రసాదు ముఖర్జీ జయంతిని ఆదివారం క్రోసూరులో నిర్వహించారు. బీజేపీ నాయకులు పీహెచ్‌సీ వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. శ్యాంప్రసాదు ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు.

8న ద్విచక్ర వాహనాల వేలం

వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలకు సంబంధించి ఈ నెల 8న వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున ఆదివారం తెలిపారు. పోలీసు స్టేషన్ ఆవరణలో జరిగే వేలంలో రూ.5వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

రేబిస్ రాకుండా జాగ్రత్తలు పాటించాలి

రాజుపాలెం, జూలై 6(ఆంధ్రజ్యోతి): జంతువులకు సంక్రమించే వ్యాధులన్నీ జూనోటిక్ వ్యాధులేనని ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ జి.వీరయ్య తెలిపారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా మండలంలోని రాజుపాలెం ప్రాంతీయ పశు వైద్యశాలలో 20 కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారన్నారు. ఈ వ్యాధులలో ప్రమాదకరమైనది రాబిస్ అన్నారు. పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.


పిడుగురాళ్ల: కుక్కలకు టీకాలు వేస్తున్న పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసరావు

● నకరికల్లు, జూలై 6(ఆంధ్రజ్యోతి): పెంపుడు కుక్కల ద్వారా రేబిస్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ బీ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ఆదివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా జంతువుల ద్వారా మానవులకు సక్రమించే వ్యాధుల గురించి నకరికల్లు ప్రాంతీయ పశు వైద్యశాలలో అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులకు రేబీస్ వ్యాధి రాకుండా టీకాలు వేశారు. కార్యక్రమంలో పీ సూర్య విజయ కుమార్ పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ పశువైద్యశాలలో కుక్కలకు ర్యాబిస్ వ్యాధి ప్రబలకుండా ఉచితంగా టీకాలను పశు సంవర్ధకశాఖ ఏడీ ఎం శ్రీనివాసరావు వేశారు. కుక్కల యజమానులకు ర్యాబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఏడాది కుక్కలకు టీకాలు వేయించాలని సూచించారు. కుక్కల యజమానులు వాటిని ఆసుపత్రికి తెస్తే ఆది, సోమవారాలలో యాంటీ ర్యాబిస్ టీకాలను వేస్తామని తెలిపారు.

● కారంపూడి, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలు, పిల్లులకు పశువైద్యాధికారి దిలీప్ యాంటీ రేబీస్ వ్యాక్సిన్ అందించారు. సుమారు 100 పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేశారు. పశువైద్యశాల సిబ్బంది బొగ్గవరపు బ్రహ్మం, అజయ్, సూరిబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాదెండ్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాదెండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా మూడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. చిరుమామిళ్ళ, జంగాలపల్లి, సంక్రాంతిపాడు గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

సాగునీటి సంఘ భవన శిలాఫలకం ధ్వంసం

రొంపిచర్ల, జూలై 6(ఆంధ్రజ్యోతి) : మండలంలోని వీరవట్నం గ్రామంలో సాగునీటి సంఘ భవనం వద్ద ఉన్న శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. 2016 సంవత్సరంలో అప్పటి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సాగు నీటి సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శిలా ఫలకం ధ్వంసం చేసిన విషయం గ్రామంలో చర్చనీయాంశమైంది. ఐతే గిట్టని వారు చేశారా? లేదా కావాలనే చేశారా? అనే దానిపై గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై వెలగ టూరి వెంకటనారాయణ రొంపిచర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భక్తులకు గుగ్గిళ్లు, పేలపిండి పంపిణీ



గుగ్గిళ్లు, పేలపిండిని పంపిణీ చేస్తున్న ట్రిపుల్‌ఎక్స్ డీలర్ భాస్కర్ తదితరులు

వినుకొండటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పూర్వం తొలి ఏకాదశి పండుగ వస్తే పేల పిండి, గుగ్గిళ్లను పంపిణీ చేయడం సంప్రదాయం. అనతికాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని ట్రిపుల్‌ఎక్స్ సోప్స్ కంపెనీ ఆధ్వర్యంలో వినుకొండ పట్టణంలో ట్రిపుల్ ఎక్స్ డీలర్ భవనాశి భాస్కర్ కోరిక మేరకు గత 25 సంవత్సరాల నుంచి కొండపైకి వెళ్లే భక్తులకు పేలపిండి ఉచితంగా వితరణ చేస్తారు. ఆది వారం పండుగను పురస్కరించుకొని ట్రిపుల్ ఎక్స్ అధినేత స్వయంగా వచ్చి వేల మంది భక్తులకు పేల పిండి, గుగ్గిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దోగిపర్తి బాబు, చంద్రశేఖర్, పొత్తూరి ప్రసాద్, పెండేల పుల్లారావు, బి.ప్రసాదరావు, సుబ్బారావు, లక్ష్మీనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నరసరావుపేట టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 15వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఆదివారం వివరించారు. రాత్రి జరిగిన కార్యక్రమంలో మహిళలు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి, వాసిరెడ్డి రవి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ రాబీస్ టీకాల పంపిణీ



టీకాలు వేస్తున్న వైద్యులు గణేష్‌కుమార్, కావ్య

శావల్యాపురం, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శావల్యాపురం పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలను పంపిణీ చేశారు. పశు వైద్యాధికారులు పాలపర్తి గణేష్‌కుమార్, జర్మీ కావ్యలు పాల్గొని 17 పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేశారు. వైద్యాధికారులు మాట్లాడుతూ మండలంలోని కారుమంచి, శావల్యాపురం, వేల్పూరు పశువైద్యశాలల్లో యాంటీ రాబిస్ టీకాలు వేస్తున్నామని, యజమానులంతా కుక్కలను తీసుకొచ్చి టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నీ అసిస్టెంట్ బుల్లెయ్య, అటెండర్ బాజీ, ఏహెచ్‌ఏలు అబ్రహం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

120 పెంపుడు జంతువులకు వ్యాక్సిన్

చిలకలూరిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పశు వైద్యశాలలో 120 పెంపుడు కుక్కలు, పిల్లులకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

● బొల్లాపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లటూరు, బొల్లాపల్లి వెటర్నరీ హాస్పటల్స్ పరిధిలో డాక్టర్ బీ కవిత ఆధ్వర్యంలో కుక్కలకు వ్యాక్సిన్‌ను వేయటం జరిగింది. వెల్లటూరు, బొల్లాపల్లి పశు వైద్య శిబిరాల ఆధ్వర్యంలో 30 కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, కుక్కల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

● ఈపూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రాంతీయ పశువైద్యశాల ఆధ్వర్యంలో ఈపూరులో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కలకు యాంటీ రెబిస్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. 20 మంది యజమానులు తమ శునకాలకు టీకాలు వేయించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పీ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రేబిస్ వ్యాధి, బ్రూసెల్లోసిస్, యాంత్రాక్స్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది, పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

కొండను ఒక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

● శివనామస్మరణతో హోరెత్తిన రామలింగేశ్వరస్వామి కొండ
● స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు
● తిరునాళ్ల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



దేవస్థాన ఆవరణలో పూర్ణకుంభంతో ప్రభుత్వ చీఫ్‌విప్ దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు



స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వినుకొండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): వినుకొండలోని కొండపై ఉన్న గంగాపార్వతి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి తిరునాళ్లను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వినుకొండ పరిసర ప్రాంతాలు, ప్రకాశం జిల్లా నుంచి వేలాది మంది భక్తులు కొండపైకి చేరుకొని స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి లీలా ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో పాటు ఎన్‌డీఏ కూటమి నేతలు ఆర్టీసీ బస్సు ద్వారా కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీరామలింగేశ్వరస్వామి కొండ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే రూ.2కోట్లు నిధులు మంజూరు చేశారని, ఆలయ నిర్మాణంతో పాటు ఘాట్‌రోడ్డు నిర్మాణాలను సంపూర్ణంగా పూర్తి చేస్తామని తెలిపారు. రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని ఒక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్ది ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. దేవాలయ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తిరునాళ్ల విజయానికి కృషి చేసిన వివిధ ప్రభుత్వ శాఖ అధికారులకు ఈ సం దర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులకు సేవలందించిన అధికారులు

కొండపైకి చేరుకున్న భక్తులకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కొండకు చేరిన భక్తులకు విశ్వహిందూ పరిషత్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 15వేల మందికి పైగా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులను కేవలం ఆర్టీసీ బస్సుల ద్వారా మాత్రమే చేరవేశారు.

● తొలి ఏకాదశి పండుగ సందర్భంగా పట్టణంలోని పురవీధుల్లో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారులు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కొండపైకి వచ్చే భక్తులకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద వినుకొండ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● మూడు సంవత్సరాలుగా కొండపై ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా వెలిగించారు. సుమారు రూ.10లక్షల వ్యయంతో క్వింటాళ్ల కొద్ది ఆవునెయ్యితో ఏర్పాటు చేసిన జ్యోతి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.

● తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని ఎన్‌ఎస్‌పీ కాలనీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలతో పాటు పాటకచేరి, జూనియర్ కాలేజీ మైదానంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఆరు వార్డులలో 'సుపరిపాలన తొలిఅడుగు'



చిలకలూరిపేట వార్డులలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

చిలకలూరిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 6, 7, 9, 21, 23, 24 వార్డుల్లో శనివారం రాత్రి, ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్ని వార్డుల్లో పార్టీ నాయకులతో కలిసి పర్యటించి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. 9వ వార్డులో మున్సిపల్ శాఖ వారు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న వెహికల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో ప్రత్తిపాటి మాట్లాడుతూ అమృత్ పథకం కింద ప్రజలకు 50 ఏళ్లపాటు తాగునీటి సమస్య లేకుండా పనులు చేయిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పేదలకోసం కట్టిన మరి కొన్ని టిడ్కో ఇళ్లను వచ్చే నెలలో వారికి కేటాయించబోతున్నామని, ఇళ్లు పొందిన వారు ఖచ్చితంగా వాటిలో నివాసముండాలని, లేకుంటే వారికిచ్చిన ఇళ్లు రద్దుచేసి, ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండపై అన్నదానం

కోటప్పకొండ క్షేత్రంలో శ్రీత్రికోటేశ్వర స్వామి వారి సన్నిధిలో చిలకలూరిపేటకు చెందిన తేళ్ళ శ్రీధర్, తేళ్ళ సుధీర్ సోదరులు వారి తండ్రి దివంగత తేళ్ళ హరి ప్రసాద్ జ్ఞాపకార్థం నిర్మించిన శ్రీత్రికోటేశ్వరస్వామి వారి నిత్యాన్నదాన మండపంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం 5 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటప్పకొండ త్రికోటేశ్వరుని ఆయన దర్శించుకున్నారు.

ఏకలవ్యుడికి నివాళి

ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పుల్లారావు పాల్గొని నరసరావుపేట సెంటర్లో రైతు బజార్ వద్ద ఉన్న ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీనునాయక్, పట్టణ గౌరవ అధ్యక్షులు బి.చిన్ననాయక్ పాల్గొన్నారు.

డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్‌కి ఘన నివాళి

వినుకొండటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జీడీసీసీబీ చైర్మన్ మక్కెనతో కలిసి జీవీ పూలమాల వేసి నివాళులర్పించా రు.

● నరసరావుపేట టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు కూచిపూడి రమేష్ మాదిగ, ముప్పాళ్ళ పెద గురవయ్య, బండారు సుధాకర్ మదిగ ఎరుకుల సేవ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేడ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

నరసరావుపేట అర్బన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

● రొంపిచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రొంపిచర్లలోని శంకర స్వామి, విప్పర్లలోని వల్లభేశ్వర స్వామి, వడ్లమూడివారిపాలెంలోని నీల కంఠేశ్వర స్వామి, మాచవరం, పరగటిచర్ల గ్రామాల్లో రామలింగేశ్వర స్వామి, సంతగుడిపాడు, గోగులపాడు గ్రామాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు మిగిలిన ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామిని భక్తులు దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

● బొల్లాపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు, వడ్డెంగుంట, బొల్లాపల్లి తదితర గ్రామాల్లో తొలి ఏకాదశి పండుగను ఘనంగా జరుపు కున్నారు. వెల్లటూరులో శ్రీ మంజునాథేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం



యడ్లపాడు చావిడిలోని పీర్లు

నరసరావుపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మొహర్రం పండుగను ఆదివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పీర్ల ఊరేగింపు ఘనంగా జరిగింది. పట్టణంలోని సత్తెనపల్లి బస్టాండ్, గుంటూరు రోడ్డు, శివుని విగ్రహం సెంటర్లోని పీర్ల చావిడిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి పీర్ల ఊరేగింపు ప్రారంభంమైన శివుడి విగ్రహం సెంటర్‌కు చేరుకుంది. పీర్లను దర్శించుకొని పూజలు చేశారు.

● రొంపిచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రొంపిచర్లలో ఏర్పాటు చేసిన పీర్లు మేళతాళాల మధ్య ఊరేగాయి. పీర్ల చావిడిలను అలంకరించారు. సంతగుడిపాడు, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డు పేట, గోగులపాడు, అలవాల, మునమాక గ్రామాల్లో జరుపుకున్నారు.

● ఈపూరు, (ఆంధ్రజ్యోతి): ఈపూరు మండలంలో మొహర్రంను పురస్కరించుకొని కొచ్చర్ల, ఈపూరు, కొండ్రముట్ల, ముప్పాళ్ళ ఇనిమెళ్ళ గ్రామాల్లో పీర్లను ఊరేగించారు.

● యడ్లపాడు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని యడ్లపాడు, కారుచోల, తిమ్మాపురం, బోయపాలెం, తోట, కొండవీడు గ్రామాల్లో ఆదివారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్ల చావిళ్ళల్లో పంజాలను వివిధ రకాల పుష్పాలతో, బాసికాలతో అలంకరించారు. ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నేత్రదానం అభినందనీయం



తిరుపతయ్య (ఫైల్ ఫొటో)

వేల్పూరు(శావల్యాపురం), జూలై 6 (ఆంధ్రజ్యోతి): మరణానంతరం నేత్రదానంతో మరొకరికి చూపును ఇవ్వడం అభినందనీయమని అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ సంద్రపాటి చలపతిరావు అన్నారు. మండలంలోని వేల్పూరుకు చెందిన ఓబూరి రామాంజనేయులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన కుటుంబసభ్యులు మృతుడి నేత్రాలు దానం చేశారు. చలపతిరావు ఇచ్చిన సమాచారంతో పెదకాకాని శంకర్ ఆస్పత్రి ఐబ్యాంక్ సిబ్బంది వేల్పూరుకు వచ్చి మృతుడు రామాంజనేయులు కళ్లలో కార్నియా పొరలను సేకరించారు. నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన మృతుడి కుటుంబసభ్యులు ఓబూరి మల్లికార్జునరావు, ఆదినారాయణ, నాగరత్నమ్మ, మంగమ్మ, నాగేశ్వరరావు, నాగజ్యోతి, అశోక్‌లను ఐ-బ్యాంక్ సిబ్బంది, చలపతిరావు, గ్రామస్థులు అభినందించారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

● టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య




ఇంటింటికి సంక్షేమ పథకాలపై అవగాహన కలిగిస్తున్న టీడీపీ నాయకులు

నరసరావుపేట రూరల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నరసరావుపేట మండలంలోని కేసనపల్లి, కొత్తపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పులిమి రామిరెడ్డి, షేక్ సుభాని. మార్కెట్ యార్డు చైర్మను పునాటి శ్రీనివాసరావు, క్లస్టర్ వసంత, దండా శివరామకృష్ణ, అబ్బూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

అందుబాటులోకి హెల్త్ చెక్ అప్ వైద్య పరికరం

చిలకలూరిపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆధునిక హెల్త్ చెకప్ వైద్య పరికరం పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో త్వరలో అందుబాటులోకి రానుంది. స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు సారధ్యంలో దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీసెస్ సంస్థ ఈ పరికరాన్ని సిద్ధం చేస్తున్నది. సుమారు రూ.15 లక్షల వ్యయంతో సమకూర్చిన ఈ పరికరం ద్వారా 43 రకాల ఆరోగ్య పరీక్షలను చేసి తగిన వైద్య సలహాలను కూడా నిపుణుల ద్వారా అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వైద్య పరికరం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పేదలకు అందించి డిజిటల్ హెల్త్ రిపోర్ట్‌ను ఇస్తామని హెల్త్ క్యాంపుల ఆర్గనైజర్ కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు. పలువురు అధికారులు, డాక్టర్లు ఆదివారం ఈ పరికరాన్ని చూసి ఎమ్మెల్యే అభినందించారు.

34 మందికి రూ.1.75 లక్షల ఉపకార వేతనాలు



ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న శ్రీవిద్య మిత్ర మండలి అధ్యక్షురాలు మర్రి లలితమ్మ

చిలకలూరిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీవిద్య మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆదివారం పెన్షనర్ల హాల్లో జరిగిన కార్యక్రమంలో ఉపకార వేతనాల పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన 33 మందికి రూ.5 వేల చొప్పున, ఫస్ట్ వచ్చిన విద్యార్థినికి రూ.10 వేలు ఉపకార వేతనాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. శ్రీవిద్య మిత్ర మండలి అధ్యక్షురాలు మర్రి లలితమ్మ మాట్లాడుతూ 75మంది మహిళలతో గ్రూపుగా ఏర్పడి 2008 నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.

మురికిపూడిలో ఒయాసిస్ వైద్యశిబిరం

చిలకలూరిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం మురికిపూడిలో ఓయాసిస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మందిని పరీక్షించి రూ.50 వేలు విలువచేసే మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సంస్థ అధ్య క్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ ప్రత్తిపాటి ప్రఫుల్లాదేవి, పాల్గొని వైద్య పరీక్షలు చేశారు.

కోటప్పకొండలో భక్తుల కోలాహలం

● ఘనంగా శ్రీ త్రికోటేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు



శ్రీత్రికోటేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల కోలాహలం

కోటప్పకొండ(నరసరావుపేట), జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. భక్తులు వేలాదిగా గిరి ప్రదక్షిణలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు కొండకు వేలాదిగా తరలి వచ్చి కోటయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. పొంగళ్లు చేసి భక్తులు స్వామికి సమర్పించారు. ఆనందవల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. సోపాన మార్గంలో భక్తులు మెట్ల పూజలు చేశారు. వినాయక స్వామి విగ్రహం, ధ్యాన శివుడి విగ్రహం, నాగేంద్రుని పుట్ట వద్ద భక్తులు పూజలు చేశారు. త్రికోటేశ్వరునికి పంచామృతాలు, విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈవో దాసరి చంద్రశేఖరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసింది. వివిధ సేవా సంస్థలు ప్రసాదాలను పంపిణీ చేశాయి. ఏటా ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించి భక్తులు ఇక్కట్లు పడుతున్న నేపథ్యంలో పోలీసు శాఖ ఈసారి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించింది. ద్విచక్ర వాహనాలు సహా ప్రైవేట్ వాహనాలను కొండపైకి అనుమతించలేదు. ఆర్టీసీ ఏర్పాటు చేసిన బస్సుల్లో భక్తులు స్వామి సన్నిధికి చేరుకున్నారు.

నల్లపాటి కుటుంబానికి సీఎం చంద్రబాబు పరామర్శ

నరసరావుపేట టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోన్‌లో ఆదివారం పరామర్శించారు. ఆయన కుమారుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర ప్రసాదుకు ఫోన్ చేశారు. నల్లపాటి శివరామచంద్రశేఖరరావు మృతికి చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

● ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



తలార్లపల్లిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

నూజెండ్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం రాత్రి మండలంలోని తలార్లపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో పేదలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు పీ - 4 విధానాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, టీడీపీ నాయకులు కుంటా కోటిరెడ్డి, బచ్చు అంజిరెడ్డి, జెక్కిరెడ్డి అప్పిరెడ్డి, మాదాల యలమంద తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కూటమి అహర్నిశలు కృషి

● రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



అలవాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

రొంపిచర్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కోసం కూటమి అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం మండలంలోని అలవాల, కొనకంచివారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం నగదు జమతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పల్లెల నాగిరెడ్డి, మొండితోక రామారావు, శాఖమూరి రామ్మూర్తి, వడ్లమూడి వెం కట కిషోర్, పొనుగోటి సాంబశివరావు, ఇంటూరి చిన వెంకటరావు, గరికపాటి తాతయ్య, గోనుగుట్ల శ్రీను, వెన్నా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు..

నరసరావుపేట టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని 13, 14 వార్డుల్లో ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కూటమి పాలనలో అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధనరావు, కొట్టా కిరణ్, గట్టుపల్లి సత్యనారాయణ, వాసిరెడ్డి రవి, గూడూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, మహిళలు, తిలకిస్తున్న పట్టణ ప్రజలు

నరసరావుపేట టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బరంపేటలో ఉన్న రాధా గోవింద మందిరం జన్నాథ రథోత్సవం వైభవంగా జరిగిందని నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఇస్కాన్ మందిరం నుంచి ప్రారంభమైన జగన్నాథ రథోత్సవం సత్తెనపల్లి రోడ్, మల్లమ్మ సెంటర్, పల్నాడు రోడ్ మీదుగా కోమల కన్వెన్షన్ వరకు నిర్వహించారు. జగన్నాథ రథోత్సవంలో పాల్గొనటం ద్వారా సర్వ శుభాలు పొందుతారని నమ్మకం. సర్వమానవాళికి మంగళకరం. జగన్నాథ రథోత్సవంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.